జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 21 | ఆగస్టు | 2025 ♦ పేజీలు : 7



## భద్రాచలం వద్ద గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం ,ఆగష్టు 20,ప్రజాజ్యోతి :** మంగళవారం ఉదయం 8:15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను తప్పక పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ప్లేడే రోజు ఉద్యోగుల.. జలా్సా..




2 లో..

- మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగుల నిర్వాకం
  డ్యూటీలో ఉన్నా ఆరుగురిలో ఐదుగురు పార్టీకి హాజరు
- పర్యవేక్షణ లోపమే ఈ సాహసాలకు కారణం

ఇలాంటివి ఎప్పుడు జరిగే తంతేనని పలువురి వాదన..
- ఒకటే డ్యూటీ, రెండు మస్టర్లు.. అందులోనూ జల్సాలు
- ఇది సంస్థ పట్ల ఉద్యోగులకు ఉన్న నిబ్బద్ధత..

ఓ వైపు పని సంస్కృతి లేక ఉత్పత్తి వ్యయం పెరగడంతో పోటి మార్కెట్ ను తట్టుకోవడం కష్టంగా మారిందని యాజమాన్యం ఆవేదన చెందుతుంటే.. మరో వైపు మాత్రం ఉద్యోగులు డ్యూటీ లకు మస్టర్లు పడి విచ్చలవిడిగా బయట జల్సాలకు పాల్పడుతున్నారు. సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్ లో కొందరు ఉద్యోగులు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

● కొత్తగూడెం (సింగరేణి), ప్రజాజ్యోతి



## తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

- జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాచలం ,ఆగష్టు 20,ప్రజాజ్యోతి :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటి మట్టం క్రమంగా పెరుగుతూ ఉధ్బతంగా ప్రవహిస్తోంది. కావున గోదావరి నది పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ

మిగతా 2 లో...

## 29 మంది మావోయిస్టులు లొంగుబాటు

- దంతేవాడలో 21 మంది
- నారాయణపూర్ లో 8 మంది
- లొంగిపోయిన మావోయిస్టుల పై 55.5 లక్షల రివార్డ్

2 లో...




## భద్రాద్రిలో గోదావరి వరద ఉధృతి...

- రెండవ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి
- వరద పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- భద్రాచలంలో కంట్రోల్ రూం ఏర్పాటు

**భద్రాచలం, ఆగస్టు 20, ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుధవారం ఉదయం 6 గంటలకు 42.20 అడుగులు ఉండగా 8.15 గంటలకు 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. 10 గంటలకు 43.60 అడుగులు, మధ్యాహ్నం 12 గంటలకు 44.30, సాయంత్రం 3 గంటలకు 45.40, సాయంత్రం 6 గంటలకు 46.60 అడుగులకు చేరుకుని

మిగతా 2 లో...



## తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ




(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , ఎస్పీ దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి, ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భద్రాచలంవద్దకరకట్టపైనుంచిగోదావరినదివరదఉధృతినిపరిశీలించారు.భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాలకుతరలివెళ్లేందుకుసిద్ధంగా ఉండాలనిసూచించారు.అక్కడ విధుల్లో ఉన్న ఎన్ డిఆర్ ఎఫ్ మరియు డిడిఆర్ ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో గోదావరి వరద ఉధృతి...

(మొదటి పేజీ తరువాయి...)



భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్కు వరద పెరగడంతో అక్కడ గేట్లు ఎత్తడంతో చర్లలో తాలిపేరు వద్ద వరద ఉధృతికి గేట్లు ఎత్తగా గోదావరిలోకి వరదనీరు వచ్చి చేరడంతో క్రమక్రమంగా గోదావరి ప్రవాహం పెరుగుతోంది. ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి రెండవ ప్రమాద హెచ్చరికగా ఉన్న 48 అడుగులకు చేరువలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిదాటడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్అజ్తో కలిసి భద్రాచలం చేరుకుని కరకట్ట వద్ద గోదావరి వరద పరిస్థితిని సమీక్షించారు. అనంతరం లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరకుండా ఉండేలా స్లూయిస్ మోటార్లను పరిశీలించి అక్కడున్న అధికారులకు పలు సూచనలు చేశారు. స్లూయిస్ లో లీకయ్యే నీటిని ఎప్పటికప్పుడు ఎత్తిపోసేలా మోటార్లు సైతం సిద్ధం చేశారు. క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి వరద ఉధృతికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్ధంగా ఉన్న ఎన్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ బృందాలతో కలెక్టర్ మాట్లాడి సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గోదావరి పెరుగుతుండటంతో కరకట్టతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లో పోలీసుశాఖ చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో స్నానఘట్టాలపైకి వరద చేరుకోవడంతో పాటు కళ్యాణకట్ట నుంచి వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో భక్తులను గోదావరిలోకి అనుమతించడంలేదు. గోదావరి వరద ఉధృతికి భద్రాచలం– కూనవరం మధ్యలోని మురుమూరు వద్ద రహదారిపైకి వరదనీరు చేరింది. అలాగే తూరుబాక డైవర్షన్ రోడ్డు పైకి వరదనీరు చేరడంతో అటు భద్రాచలం–చర్ల, ఇటు భద్రాచలం–కూనవరం ప్రాంతాలకు రాకపోకలు నిలిపివేశారు. అలాగే వరద నేపథ్యంలో భద్రాచలం సబ్కలెక్టర్ కార్యాలయంలో, ఐటీడీఏలో కంట్రోల్రూములను అధికారులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం ప్రజలు ఐటీడీఏ కంట్రోల్రూం 7995268352, సబ్కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 08743–232444, 7981219425లను సంప్రదించాలని కోరారు.

### అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : మంత్రి పొంగులేటి

భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వరద పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర రెవెన్యూ, ఆర్థికశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతాలు, వాగుల వైపు వెళ్లకుండా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తనకు సమాచారం అందించాలని, ప్రజలెవరికీ నష్టం కలగకుండా చూడాలని సూచించారు.

# ప్లేడే రోజు ఉద్యోగుల జల్సా

కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 20, (ప్రజాజ్యోతి) : ఓ వైపు పని సంస్కృతి లేక ఉత్పత్తి వ్యయం పెరగడంతో పోటీ మార్కెట్ ను తట్టుకోవడం కష్టంగా మారిందని యాజమాన్యం ఆవేదన చెందుతుంటే.. మరో వైపు మాత్రం ఉద్యోగులు డ్యూటీ లకు మస్టర్లు పడి విచ్చలవిడిగా బయట జల్సాలకు పాల్పడుతున్నారు. సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్ లో కొందరు ఉద్యోగులు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 17వ తేదీ ఆదివారం ఫస్ట్ షిఫ్ట్ లో డ్యూటీకి హాజరైన ఆరుగురిలో ఐదుగురు ఉద్యోగులు హాజరు నమోదు (మస్టర్లు) వేసుకున్న తర్వాత విధులను పక్కనబెట్టి బయటికి వెళ్లి జల్సా పార్టీలకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఉదయం 10 గంటలకే వర్క్ షాప్ నుంచి బయటకు వెళ్ళిన వీరు మేకను కోసుకొని విందు చేసుకున్నట్లు తెలిసింది. ఈ పార్టీలో ఎలక్ట్రిషన్, ఫోర్ మెన్, ఫిట్టర్, టిండాల్ సిబ్బందితో పాటు ఓ సూపర్ వైజర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్లేడే రోజు విధులకు వచ్చిన వారికి రెండింతల మస్టర్లు ఇవ్వడం సింగరేణిలో ఉన్న పాత ఆచారం. అయితే అలాంటి రోజే ఉద్యోగులు మస్టర్లు వేసుకుని విధులు మానేయడం కూడా గతంలోనే అలవాటైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్యోగులపై పర్యవేక్షణ చేస్తూ.. బాధ్యత వహించేవారు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో, కొంతమంది సిబ్బంది పని సమయాన్ని వదిలి బయటకు వెళ్ళిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఉత్పాదకత తగ్గిపోవడంతో పాటు, సంస్థ ఆర్థిక వ్యవహారాలు కూడా దెబ్బతింటున్నాయని యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తోంది. పోటీ మార్కెట్ లో ఇప్పటికే ఉత్పత్తి వ్యయం ఎక్కువ కావడం సింగరేణికి తలనొప్పిగా మారింది. దీంతో ఇలాంటి సంఘటనలు కొనసాగితే సంస్థ ప్రతిష్ఠ మరింత దెబ్బతింటుందనే ఆందోళనలు వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై విచారణ జరిపి, విధులు మానేసి జల్సాలకు వెళ్ళిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల వర్గాలే డిమాండ్ చేస్తున్నాయి. అంతే కాక, ఆ రోజే సింగరేణి సీఎండి కార్పొరేట్ పరిధిలోనే ఉండగా, మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు ఇలాంటి నిర్వాకానికి పాల్పడడం ఈ ఎపిసోడ్ మొత్తంలో ఓ 'కొసమెరుపు' అంశంగా మారింది.

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం - రాజీవ్ కుమార్ (ఏజీఎం)



"ఆదివారం రోజు మెయిన్ వర్క్ షాప్లో డ్యూటీకి హాజరు కావాల్సిన కొందరు ఉద్యోగులు మస్టర్లు వేసుకుని బయటికి వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం మాకు అందింది. ఈ ఘటనపై విభాగ స్థాయిలో విచారణ చేపట్టాం. పూర్తి నివేదికను సేకరించి కార్పొరేట్ కార్యాలయానికి పంపిస్తాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత ఉద్యోగులపై తగిన క్రమశిక్షణ చర్యలు తప్పక తీసుకుంటాం."

## వ్యసనాలకు బానిస కావద్దు

- యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు ... ఎస్ ఐ మధుప్రసాద్



ములకలపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి: యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ములకలపల్లి ఎస్ ఐ మధుప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, అన్నారు. మత్తుపదార్థాలు విక్రయించే వారు విద్యార్థులే లక్ష్యంగా తీసుకుంటున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు, వ్యక్తులను గమనిస్తూ ఉండాలని ఏదైనా అనుమాన స్పదంగా కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమాన స్పద వ్యక్తుల సమాచారాన్ని అధ్యాపకులకు గాని, స్థానిక పోలీసులకు లేదా డైల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఎస్ కల్పన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అతహర్ అలీ, అధ్యాపకులు సి హెచ్ రాజేశ్వరి, బి కుమారస్వామి, సూచరిత, చంద్రమౌళి, సతీష్, ప్రమీల, రజిని, సుప్రియ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## 29 మంది మావోయిస్టులు లొంగుబాటు



చర్ల, ఆగస్టు 20: (ప్రజా జ్యోతి ): తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో బుధవారం రెండు వేరువేరు ప్రదేశాల్లో 29 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్ గఢ్ లో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ బుధవారం, అబుజ్మడ్ లోని కుతుల్ ప్రాంతంలో చురుకుగా ఉన్న ఇద్దరు మహిళలతో సహా ఎనిమిది మంది నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో డీవీసీఎం దాక్టర్ సుక్లాల్ కూడా ఉన్నారు, వీరికి లక్షల రూపాయల రివార్డు ప్రకటించారు. ఈ ఎనిమిది మంది నక్సలైట్లపై మొత్తం రూ. 30 లక్షల రివార్డు ప్రకటించినట్లు ఎస్పీ తెలియజేశారు. నిరంతర భద్రతా కార్యకలాపాలు ఒత్తిడి కారణంగా, నక్సల్ సంస్థలో కీలక లోభాగంగా మావోయిస్టులు లొంగిపోయారు .ప్రభుత్వ పునరావాస పథకం ప్రయోజనం కింద లొంగిపోయిన నక్సలైట్లందరికీ రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం వారికి భద్రత, గృహనిర్మాణం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలు కల్పిస్తామని ఎస్పీ గుడియా అన్నారు. అబుజ్మడ్ వంటి మారుమూల సున్నితమైన ప్రాంతంలో నక్సలైట్ల లొంగుబాటు ఈ ప్రాంతంలో నక్సలైట్ కార్యకలాపాలకు పెద్ద దెబ్బగా మారుతుందని స్థానిక స్థాయిలో శాంతిని నెలకొల్పడంలో సహాయపడుతుందని పోలీసులు భావిస్తున్నారు. ఛత్తీస్గఢ్ లోని దంతేవాడ జిల్లాలో బుధవారం 21 మంది మావోయిస్టులు దంతెవాడ సూపరెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం లో లొంగిపోయారు. లొంగిపోయిన 21 మంది మావోయిస్టుల్లో 13 మంది మావోయిస్టులపై 25.5 లక్షల రివార్డు ప్రకటించారు. వీరంతా గతంలో రోడ్లను త్రవ్వటం బ్యానర్లు కట్టడం రోడ్డుకు అడ్డంగా చెట్లు నరికి వేయడం కరపత్రాలు పంచటం పోస్టర్లు అతికించడం లాంటి సంఘటనలో పాల్గొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులందరికి ఛత్తీస్గఢ్ ప్రభుత్వం పునరావాస విధానం ప్రకారం 50వేల రూపాయల నగదు వ్యవసాయానికి నైపుణ్యానికి తగినటువంటి శిక్షణ ఇవ్వబడుతుందని పోలీసు ఉన్నతాధికారులు తెలియజేశారు.

# గుంతల రోడ్లకు మరమ్మతులు చేయండి మహాప్రభో...

- కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి
- గుంతల రోడ్ల వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన




**బూర్గంపహాడ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** పారిశ్రామిక ప్రాంతమైన సారపాక మసీద్ రోడ్డు గ్యాస్ గోడౌన్ సమీపంలో రహదారి గుంతలమయంగా మారిందని, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుంచి సారపాక వరకు ప్రధాన రహదారి బీటీ రోడ్డు సైతం గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సారపాకలో గుంతల రోడ్ల వద్ద నాయకులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్రెడ్డి, బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనులు మాట్లాడుతూ రహదారులన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడిన సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వర్షాలు పడితే చిత్తడిగా మారి నీళ్లు నిలిచి మళ్లీ రోడ్లు పాడవుతున్నాయని శాశ్వత పరిష్కారం చూపేలా ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు ప్రాణాపాయంగా మారినా అర్అండ్బి అధికారులు, ఎమ్మెల్యే మొద్దు నిద్ర వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు ఎక్కడా మరమ్మతులకు గురికాలేదని, ఒకవేళ గుంతలు పడ్డా అప్పటి ఎమ్మెల్యే హయాంలో మరమ్మతులు తక్షణమే చేపట్టి వాహనదారులు, ప్రజల సమస్య తీర్చారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే. సంబంధిత శాఖ అధికారులు కళ్లుతెరిచి తక్షణమే గుంతలు పడిన రహదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైతే నిధులు మంజూరు చేసి కొత్తగా రోడ్లు వేయించాలని లేనిపక్షంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పంగి సురేష్, కర్రి నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, బానోతు శ్రీను, గుల్ మహ్మద్, ఖాదర్, ఈశ్వరరావు, చట్టు ఆంజనేయులు, టిప్పు సుల్తాన్, దాసరి మోహనరావు, బండారు లక్ష్మీనారాయణ, ఆకుల పద్మ, అరుణ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

- పిఆర్ టియుటిఎస్ మహా ధర్నాను విజయవంతం చేయండి




**చర్ల , ఆగష్టు 20(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం సిపిఎస్ విధానాన్ని రద్దుకోరుతు సెప్టెంబర్ ఒకటి న పిఆర్టియుటిఎస్ రాష్ట్ర శాఖ తలపెట్టిన హైదరాబాద్ ఇందిరాపార్క్ లో జరగబోవు మహా ధర్నాకి సంబంధించిన పోస్టర్ని సత్యనారాయణపురం జెడ్పీఎస్ఎస్ పాఠశాల యందు విడుదల చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. వేలాదిగా సిపిఎస్ ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా హైదరాబాదులో జరగబోవు మహాధర్నాలో పాల్గొనాలని వారికి మద్దతుగ జి పీ ఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారని వారు ఇచ్చిన వాగ్దానం అమలు జరిగే విధంగా సామరస్యంగా చర్చలు జరిపి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయవలసిందిగా పిఆర్టిటి యు టి ఎస్ చర్లమండల అధ్యక్షులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ డిమాండ్ చేశారు .అనంతరం ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి అదేవిధంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి అయిన లక్ష్మణ దామోదర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి, సారయ్య, వీరభద్రం ,వేణు, శ్రీనివాస్ ,గురుమూర్తి , రామ్మోహన్, నాగేశ్వరరావు ,పొన్నం సావిత్రి ,జ్యోతి, నిర్మల ,ఇందిరా, పద్మలత ,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కాంతయ్యకు అవార్డు

- గ్లోబల్ హ్యూమన్ పీస్ అవార్డు



**జూలూరుపాడు, ఆగష్టు 20(ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి కి చెందిన దళిత బిడ్డ సీనియర్ న్యాయవాది కొత్తగూడెం కోర్టులో గత 26 సంవత్సరాల నుంచి న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ కక్షిదారుల తరపున న్యాయవాదిగా పనిచేస్తున్న గడిదేసి కాంతయ్యను గ్లోబల్ హ్యూమన్ పీస్ అవార్డు యు ఎస్ ఏ ఎంపిక చేసినట్లు ఆయన తెలియజేశారు ఈ అవార్డును ఈ నెల 23వ తారీఖున చెన్నైలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రదా నం చేస్తారని తెలియజేశారు .న్యాయవాది కాంతయ్యను పలువురు అభినందిస్తున్నారు కష్టపడి పని చేస్తూ చదువుకుంటూ అంచలంచలుగా ఎదుగుతూ తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో ఆసరాగా ఉంటూనే మరోపక్క రోగులకు ప్రథమ చికిత్స అందించుకుంటూ ఉన్నత చదువులు చదివి లా పట్టా పొంది న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ నిరాడంబరుడుగా ముక్కుసూటి మనిషిగా నిజాయితీగా పేరున్న కాంతయ్య అవార్డుకు ఎంపి కావడం పట్ల పలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గణేష్ విగ్రహ అమ్మకం దారులు భద్రతా ప్రమాణాలు పాటించాలి

- ట్రాన్స్కో డీఈ జీవన్ కుమార్

**బూర్గంపహాడ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** గణేష్ విగ్రహాల అమ్మకందారుల ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఏమైనా ఉంటే భద్రతా ప్రమాణాలు పాటించాలని, విద్యుత్ సిబ్బందితో అందుబాటులో ఉండి జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్కో డీఈ జీవన్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాడకంలేని కేబుల్ తీగలను తొలగించాలని, కేబుల్ టీవీ ఆపరేటర్లకు ముందుగానే సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వదులుగా వేలాడుతున్న కేబుల్ వైర్లను తప్పనిసరిగా మూడు అడుగుల దూరం విద్యుత్ లైన్ల కింద బంచ్ చేసి కట్టాలని, ఈ పనులు సంబంధిత విద్యుత్ సిబ్బంది పర్యవేక్షణలో జరగాలన్నారు. గణేష్ నిమజ్జన మార్గంలో, నిమజ్జన ప్రదేశాల్లో వదులుగా ఉన్న లైన్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో సంప్రదింపుల్లో ఉండాలని, రాష్ట్రంలో గణేష్ విగ్రహాలను తీసుకువెళ్లే సమయంలో విద్యుత్ | ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. భద్రాచలం, బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల్లో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకూడదని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీజయంతి

- విగ్రహానికి పూలమాలలు



**జూలూరుపాడు ఆగష్టు 20(ప్రజా జ్యోతి) :** జూలూరుపాడు మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు నివాళులర్పించిన అనంతరం కొబ్బరికాయలు కొట్టారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మధు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో ఎన్నో విప్లవత్మకమైన మార్పులు తీసుకువచ్చారని. భారతదేశం యొక్క ఘనతను ప్రపంచ దేశాల్లో చాటారని అన్నారు. రాజీవ్ గాంధీ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకువెళ్లారని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణలో రాజీవ్ గాంధీ పేరుతో అనేక సంక్షేమ పథకాలు నడుస్తున్నాయని అన్నారు రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో కాంగ్రెస్ ప్రతీ కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలోరామిశెట్టి నాగేశ్వరరావు, నున్న రంగారావు, రామిశెట్టి రాంబాబు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కొండెం జోగారావు,మాసినేని సత్యం,సిరిపరుపు శీను, తాలూరి అచ్చయ్య, రమేష్, కిషోర్, కోటి,షేక్ జానీమియా, లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు,రేగళ్ల నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,వారి అభిమానులు,పెద్దలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



**బూర్గంపహాడ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ కైపు లక్ష్మినారాయణరెడ్డి రెండు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు విద్య అందించడం వల్ల భవిష్యత్లో మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతూ తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. ఫ్యాన్లు వితరణ చేసినందుకు ట్రస్టు నిర్వాహకులను పాఠశాల హెచ్ఎం శిరోమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాదె నర్సిరెడ్డి, సభ్యులు సోము ఆదిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకటనాగిరెడ్డి, ఉపాధ్యాయులు రామారావు, సైదులు, కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తండాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం టౌన్, ఆగష్టు 20 (ప్రజాజ్యోతి):** గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తీవ్రస్థాయిలో గోదావరి వరద తిరుగుతున్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదిలోకి వరద తీవ్రత పెరిగిందని, రెండవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉన్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్ట్ ను ప్రజలకు తెలియజేస్తూ, హెచ్చరికలు జారీ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. అధికారులందరూ ముంపు ప్రాంతాలలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని, పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. గోదావరి కరకట్ట స్లూ ఈజ్ లు వద్ద ఇరిగేషన్ అధికారులు కేంద్రీకరించి పనిచేయాలని అన్నారు. గోదావరి వరద పెరిగే కొద్దీ రహదారులు మూతపడి రాకపోకలు బంద్ అయ్యే అవకాశం ఉన్నందున నిత్యవసర వస్తువులన్నీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. సిపిఎం కార్యకర్తలు అందరూ ముంపు ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## తుళ్ళిక శ్రీ భౌతికాయానికి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,ఆగష్టు20,ప్రజాజ్యోతి :** మండలంలోని వెంకట్యతండా గ్రామానికి చెందిన తులికశ్రీ కాబోయే భర్త వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి నివాసానికి వెళ్లి తుళ్ళిక శ్రీ భౌతికాయానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ – ఉమా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, భూక్యా సర్దార్, బానోత్ రవి,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ప్రభావంతో ప్రస్తుతం పినపాక మండలానికి ఇబ్బంది లేదు

- **పినపాక తహసిల్దార్ గోపాలకృష్ణ**



**పినపాక, ఆగష్టు 20(ప్రజాజ్యోతి):** వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు ముందుగానే తీసుకున్నామని పినపాక తహసీల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటివరకు గోదావరి వరద వల్ల పినపాక మండలానికి ఎటువంటి ముప్పు లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నట్లుగా తెలియజేశారు. గత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## మద్దుకూరు జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు

- **భయాందోళన చెందుతున్న పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు**





**చంద్రుగొండ మండలం ఆగస్టు 20 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు జాతీయ రహదారి మూల మలుపు పై జరుగుతున్న వరుస ప్రమాదాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు ఇటీవలే వారం రోజుల్లో నాలుగు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. బుధవారం తెల్లవారుజామున మరో లారీ పాఠశాల ప్రహరీ గోడ ను తగిలి పడిపోయింది మలుపుపై ఉన్న పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు గతం లో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. అయినా ప్రమాదాలను నివారించ లేకపోయారు ఇప్పటికైనా ఈ ప్రమాదాలను నివారించాలని అధికారులను కోరారు.

## ప్రభుత్వ దవాఖానాలలో సాధారణ ప్రసవాలు

- **జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి**

**పినపాక, ఆగష్టు 20(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ దవాఖానాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి తెలియజేశారు. బుధవారం ఆమె మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన దేవి అనే గర్భిణికి జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ డెలివరీ అయ్యిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లుగా తెలియజేశారు.మాతా శిశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వచ్చే సీజన్ కావున గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. పాండురంగాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లుగా తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.





# పంచాయతీల్లో పడకేసిన ప్రత్యేక అధికారుల పాలన





**పినపాక, ఆగష్టు 20(ప్రజాజ్యోతి ):** నిధులు లేక పడకేసిన పాలన సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన వెంటనే గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు ఆగిపోవడం, మరోవైపు గ్రామపంచాయతీల్లో పాలన చూడాల్సిన ప్రత్యేకాధికారులు పత్తా లేకుండా పోవడంతో గ్రామపంచాయతీల్లో పాలన అధ్వానంగా మారింది.

> ››› **నిధులు లేక పడకేసిన పాలన**

వారానికి ఒక్క రోజు కూడా గ్రామపంచాయతీలకు రాని ప్రత్యేకాధికారులు. సమస్యలు చెప్పుకొనేందుకు ఎవరూ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు,మరోవైపు నిధుల్లేక పంచాయతీల్లో పేరుకుపోయిన సమస్యలుపంచాయతీ కార్మికులకు జీతాలు అందక అవస్థలుడీజిల్‌కు కూడా డబ్బులు లేకపోవడంతో మూలనపడ్డ ట్రాక్టర్లుఅధ్వానంగా మారిన పారిశుధ్యంసర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన వెంటనే గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు ఆగిపోవడం, మరోవైపు గ్రామపంచాయతీల్లో పాలన చూడాల్సిన ప్రత్యేకాధికారులు పత్తా లేకుండా పోవడంతో గ్రామపంచాయతీల్లో పాలన అధ్వానంగా మారింది. పంచాయతీ కార్మికులకు కూడా జీతాలు అందని పరిస్థితి నెలకొన్నది. జిల్లా ఉన్నతాధికారులు గ్రామపంచాయతీల్లో పర్యటించేందుకు వస్తే తప్ప ప్రత్యేకాధికారులు గ్రామపంచాయతీలకు రావడంలేదని ప్రజలు చెబుతున్నారు. కనీసం వారానికి ఒక్కరోజు కూడా గ్రామాలకు ప్రత్యేకాధికారులు రాకపోవడంతో గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకాధికారులు బాధ్యతలను విస్మరించడంపై కలెక్టర్ సీరియస్ అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతున్నది.ప్రత్యేకాధికారులుగా నియమించిన తర్వాత నెలరోజులపాటు వారంలో రెండు, మూడు రోజులు వెళ్లిన ప్రత్యేకాధికారులు తదనంతరం గ్రామపంచాయతీల్లో నయా పైసా నిధులు కూడా లేకపోవడంతో పోవడం మానేశారు. జిల్లాస్థాయి మొదలుకొని మండలస్థాయి వరకు అన్ని శాఖల అధికారులకు గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు అప్పగించారు. ఆయా శాఖల్లోని రెగ్యులర్ పనులతోపాటు ఆయా గ్రామపంచాయతీలకు సంబంధించి ప్రత్యేకాధికారి పనులను కూడా నిర్వహించాల్సిన పరిస్థితి.ఒక్కో అధికారికి రెండు గ్రామాలకు ప్రత్యేకాధికారిగా నియమించిన జిల్లా ఉన్నతాధికారులు పక్కపక్క గ్రామాలు కాకుండా ఆయా మండలాల్లోని అటు చివర, ఇటు చివర గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారుల బాధ్యతలు అప్పగించడం కూడా సమస్యగా మారిమరోవైపు గత వేసవి సమయంలో గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మరమ్మతుల పనులకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లులే రాకపోవడంతో ప్రత్యేకాధికారులు గ్రామపంచాయతీలవైపు చూడడం లేదనే వాదన వినిపిస్తున్నది. మరోవైపు ఎన్నికలు నిర్వహిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయనుకుంటే ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక లేకుండా ముందుకు వెళ్తుండడంతో ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారనేది స్పష్టత లేకుండా పోయిది గ్రామపంచాయతీల్లో పాలన పడకేసింది. పల్లెప్రగతి కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువచ్చి దేశంలో ఎక్కడాలేని విధంగా పచ్చని పల్లెలుగా అవార్డులను సొంతం చేసుకున్న గ్రామపంచాయతీల్లో పాలన ఏడాదిలో అస్తవ్యస్తమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నయా పైసా నిధులివ్వకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. ప్రత్యేకాధికారులను నియమించడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు నిలిచిపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని గ్రామపంచాయతీలు దేశంలోనే ఆదర్శంకాగా,ఉండగా ప్రస్తుతం పరిస్థితి అధ్వానంగా మారింది. గతేడాదిగా పంచాయతీ కార్మికులకు జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కనీసం డ్రైనేజీ పైప్‌లైన్‌లకు కూడా మరమ్మతులు చేయలేని పరిస్థితి నెలకొనడంతో గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామపంచాయతీల్లోని రోడ్లు ప్రస్తుతం మురుగునీటితో దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు వర్షాలు పడుతుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఇచ్చిన ట్రాక్టర్లు ప్రస్తుతం మూలనపడ్డాయి. ట్రాక్టర్లకు ఈఎంఐ కట్టలేని పరిస్థితితోపాటు కనీసం డీజిల్‌కు కూడా డబ్బులు లేకపోవడంతో ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. ట్రాక్టర్లు మూలన పడటంతో ఇంటింటికెళ్లి తడి–పొడి చెత్త సేకరించే ప్రక్రియ కూడా గ్రామాల్లో నిలిచిపోయింది.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:** మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కూరగాయల మార్కెట్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎంతో సేవ చేయడం జరిగిందని కొనియాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు సుదర్శన్ కోరి, జాఫర్, పింగళి నరేష్, తాటి భిక్షం, పాయం స్వాతి, కిన్నెర నర్సయ్య, భాధవత్ సరోజ, పూనెం మధు, వచ్చా వెంకన్న, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు మొక్కలను పెంచటమే మార్గం- ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,ఆగష్టు20,ప్రజాజ్యోతి :** కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, మండలంలోని గోలియా తండ పంచాయతీ పశువుల సంత ఆవరణలో మొక్కని నాటారు.వారు మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు.ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి పౌరుడు మొక్కల సంరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు. నాటిన ప్రతి మొక్కకు ప్రతిరోజు నీరును అందించాలని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఎంపీడీవో మల్లీశ్వరి,ఎంపీఓ గాంధీ , ఏపీవో శ్రీనివాస్,ఈసీ తిరుపతి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు,ఆత్మకమిటి చైర్మన్ బోడ మంగీలాల్ , బానోత్ రవి ,రామకృష్ణ, కోరం హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.





# ఆగస్టు 25 నుండి 30 వరకు తెలంగాణ విద్యార్థి పోరు యాత్ర (జీపు జాత)

- రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు: పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.




**భద్రాచలం,ఆగష్టు 20,ప్రజాజ్యోతి :** రాజకీయ మైలేజ్ కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో కొత్త హామీలు ఇస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విమర్శించారు. బుధవారం ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో పీడీఎస్యు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్: ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని కాంపాటి పృథ్వీ ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సంస్థలపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత: ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు, టీచర్ల ఖాళీల కారణంగా విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఆయన కోరారు. బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని డిమాండ్: విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం వలన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, వెంటనే 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**అధికారుల ఖాళీలపై ఆందోళన:**

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా కాలయాపన చేయడం వల్ల 500కు పైగా ఎంఈఓ, 28 డీఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థతకు గురవుతున్నారని వాపోయారు. పీడీఎస్యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 8,000 కోట్లకు పైగా పెండింగ్ ఫీజులు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్, డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

- ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు.



**ములకలపల్లి, ఆగస్టు 20, ప్రజాజ్యోతి:** యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు సరిపడా యూరియా సహకార సంఘంలో అందుబాటులో ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబుతో కలిసి మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ఎరువులను నిర్ణిత రేట్లకే విక్రయించాలని ఎవరైనా అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులందరూ నానో యూరియా మరియు నానో డిఎపి లను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించినారు. రైతులందరూ పైపాటుగా నానో యూరియా మరియు నానో డిఏపి వాడాలని కోరినారు. 500 మి. లి నానో యూరియా ఒక యూరియా బస్తా తో సమానమని, నానో యూరియా వాడడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. పంటలకు కావాల్సినంత యూరియా ఎప్పటికప్పుడు సహకార సంఘం లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. వరి పొలాలలో అజోల్లా వాడకం వల్ల యూరియా వాడకం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ములకలపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ అధ్యక్షుడు పెటేటి నర్సింహారావు, జిల్లా నాయకులు బత్తుల అంజి లు కార్య కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మాజీ ప్రధాని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాణ కర్త భారతజాతి ముద్దు బిడ్డ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ యే అని అన్నారు. భారతదేశం లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి టెక్నాలజీని దేశానికి పరిచయం చేసింది రాజీవ్ గాంధీ నే అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గాదే తిరుపతిరెడ్డి, పాలకుర్తి రత్నభూషణం, కరుటూరి కృష్ణ, సురభి రాజేష్, మీడియం నారాయణ, గజ్జెల రాకేష్ పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత దివంగత రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వనమా గాంధీ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ భారత యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని, సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాలు కల్పించారని అన్నారు. ఆయన కలలే నేటి డిజిటల్ భారతానికి పునాదిగా మారాయని, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి రాంబాబు, ఇనుగంటి ప్రసాద్, ఎస్.టి. సెల్ మండల అధ్యక్షుడు కారం శివ, వనమా శీను, వేముల నడిపి, రమేష్, బజార్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, కొత్తగూళ్ల సీతయ్య, కొత్తగూళ్ల మహేష్, సతీష్, మహేష్, కంచర్ల రాఘవ, చేపూరి భాస్కర్, దోసపాడు శంకర్రావు, గొల్ల శీను, వెంకట్రావు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు విజ్ఞప్తి

**చర్ల, ఆగష్టు 20:(ప్రజా జ్యోతి ):** చర్ల నుండి భద్రాచలం వెళ్ళు ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు పడుతూ ఉండటంతో చర్ల,భద్రాచలం ప్రధాన రహదారి దుమ్మగూడెం మండలం, తూరుబాక గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు గోదావరి వరదల వల్ల నీట మునగడం వల్ల చర్ల , భద్రాచలం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కావున చర్ల నుండి భద్రాచలం వైపు వెళ్లే ప్రయాణికులు దుమ్మగూడెం ములకలపాడు క్రాస్ రోడ్డు నుండి ఆర్లగూడెం, మారాయి గూడెం, రామచంద్రుని పేట,ఎటపాక మీదుగా భద్రాచలం వెళ్లవలసిందిగా కోరడమైనది అని చర్ల సి ఐ రాజు వర్మ తెలియచేసారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20,ప్రజాజ్యోతి:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ సూచించారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో కమిటీ సభ్యులు, వివిధ మతస్తులు, వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఉత్సవాల సమయంలో ఎలాంటి వివాదాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కరెంట్ కనెక్షన్ విషయంలో ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని, చర్చిలు, మసీదులు వంటి ప్రార్థనా మందిరాల సమీపంలో మండపాలు ఉంటే వారి ప్రార్థన సమయాల్లో శబ్దాన్ని తగ్గించాలన్నారు. అలాగే గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసేవారు పోలీసుల లింక్ ద్వారా ఆన్ లైన్ లో తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిమజ్జన సమయాలను ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. ఇతర మతాలను గౌరవిస్తూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలని ఎస్సై పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 20,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో దరఖాస్తు చివరి తేదీ ఆగష్టు 31

- ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ విడుదల.

**టేకులపల్లి,ఆగష్టు20,ప్రజాజ్యోతి:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ఈ నెల 31తేదీ చివరి వరకు అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ ఎం.మోహన్ రావు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉపాధ్యాయుల సమక్షంలో ఓపెన్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ లో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాల గడువును ఈనెల 31 వరకు పొడిగించారు. టాస్ దూరవిద్యావిధానంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులను అందిస్తున్నది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టింది. అడ్మిషన్ ప్రక్రియను ఇప్పటికే ఒకసారి పొడిగించారు.ఆ చివరితేదీ ముగినయనుండటంతో మరోమారు దరఖాస్తు చివరితేదీని పొడిగించారు. పూర్తివివరాలకు అధికారిక వెబ్ సైట్ www.telanganaopenschool.org చూడవచ్చు,పూర్తి వివరాల కోసం 9704024681,9908686028 నంబర్లను సంప్రదించగలరని వారు తెలిపారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**టేకులపల్లి, ఆగష్టు20, ప్రజాజ్యోతి:** ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం బోడు సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ, భారతరత్న ఘనుడు ఐటీ రంగంలో చేసిన విశేష కృషి ఫలితంగానే దేశం నేడు సాంకేతిక రంగంలో దూసుకుపోతోందని, ఆయన ముందుచూపు, పట్టుదల, అంకితభావమే దీనికి కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, మాజి సర్పంచ్ కోరం ఉమా, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీ లాల్, మండలం నాయకులు ఈది గణేష్, సర్దార్, మధు రెడ్డి, సంజయ్, రవి, ధర్మ, లక్ష్మయ్య, రామారావు, కోరం హనుమంతు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా ఉద్యోగులకు సేవలందించాలి



**ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థలో ఉద్యోగులకు జాప్యం లేకుండా సేవలందించాలని సింగరేణి డీజీయం (పర్సనల్) అజ్మీరా తుకారాం అధికారులకు సూచించారు. బుధవారం జియం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ డిపార్ట్మెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్, గృహ రుణాల రాయితీ, కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు, కాంట్రాక్ట్ ఉద్యోగుల బ్యాంకు ఇన్సురెన్స్ వివరాలాంటి సంక్షే మ పథకాలు, ఉద్యోగుల గైర్హాజరు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గనులు, డిపార్టుమెంట్ల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తు దారులకు నిత్యం సమాచారం అందిస్తూ, వేగంగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేస్తూ పెండింగ్ దరఖాస్తులు లేని ఏరియాగా ఇల్లెందు ఏరియానను నిలపాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, అజయ్, సంక్షేమ అధికారులు ఇక్బాల్ షరీఫ్, అశోక్, అన్ని విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన - ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ఆగష్టు20, ప్రజాజ్యోతి:** మండలంలోని గోలియాతండ గ్రామపంచాయతీ పరిధిలోనీ ఇందిరమ్మ ఇళ్లనుఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడాతు ఇళ్లు వచ్చి తలదాచుకునే స్థలం దొరకడం పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ ఆనందాన్ని పంచుకుంటూ, ఎమ్మెల్యే కృషితో ఇళ్లు లభించాయని, అందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఎంపీడీవో మల్లేశ్వరి, ఎంపీఓ గాంధీ, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, బానోత్ రవి, రామకృష్ణా, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.



# టిబిజికెఎస్ సమావేశంలో పాల్గొన్న హరిప్రియ నాయక్

**ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయంలోబుధవారం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ నాయక్, బాల్క సుమన్, కోరుకంటి చందర్, గండ్ర వెంకట రమణారెడ్డి లు మాట్లాడుతూ సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందులో కాలక్రమమైన ఏళ్ల తరబడి బొగ్గును వెలికి తీయడం వల్ల ఇల్లందు ప్రాంతం వెలవెలబోతున్న కారణంగా మూతపడిన బహుగల ప్రాంతంలో మ్యూజియంలో ఏర్పాటు చేసి మైనింగ్ విద్యార్థులకు అందుబాటులో ఉంచి ఇల్లందు మనుగడను ఇల్లందుకు ఉన్న గుర్తింపును కాపాడాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సింగరేణి కార్మికుల డిమాండ్లు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కెసిఆర్ హయాంలో సింగరేణి కార్మికులు,




సింగరేణి కార్మిక కుటుంబాలు సుభిక్షంగా ఉన్నారని, కార్మికుల సంక్షేమం కోసమే అనుక్షణం పాటుపడిన ముఖ్యమంత్రి కెసీఆర్ కే దక్కిందని పేర్కొన్నారు. బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందు చరిత్ర కనుమరుగు కాకుండా అన్ని భూగర్భ గనులు మూతపడుతుంటే పూసపెల్లి మైనింగ్ అందుబాటులో ఉంచి ఇల్లందు మనుగడను కాపాడాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరిన వెంటనే తక్షణమే చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. 645 బ్యాక్లాగ్ పోస్టులతో పాటు, 545 భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు అనేది కొత్త బొగ్గు గనులను సాధించడంతోనే ముడిపడి ఉందని, ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించి సింగరేణి కార్మికుల భవిష్యత్తును తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనుల సింగరేణి కేటాయించే విధంగా చొరవ చూపాలని ఎన్నికలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు రద్దు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ 2024-25 వ వార్షిక సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని అందులో నుండి 35 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 190/240 మస్టాలు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ కార్మికులుగా చేయాలని, వివిధ డిజిగ్నేషన్లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లో ఖాళీలను భర్తీ చేయాలని, రూ. 40వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా కొప్పుల ఈశ్వర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం




**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ స్కూల్ / కళాశాలలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య బృందం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించింది. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పిల్లలు రోజూ రెండు పూట్ల స్నానం చేయాలని, చేతుల శుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. వాతావరణం చల్లగా ఉన్నందున పొడి దుస్తులు ధరించడం ద్వారా చర్మ సంబంధ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చని తెలిపారు. అలాగే యుక్తవయసు బాలికలు రక్తహీనత రాకుండా హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకుని, ఐరన్ మాత్రలు తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చైతన్య, హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ఎం.ఎల్.హెచ్.పి సోనియా, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, నర్సింగ్ ఆఫీసర్ మమత, ఆశా కార్యకర్త అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మత్తులు చేయాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి
- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బి.వీరభద్రం




**టేకులపల్లి, ఆగష్టు20, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజీ మరమ్మత్తులు సమస్యలపై డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బి.వీరభద్రం బుధవారం విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీకి వెళ్లేటువంటి రోడ్డు మార్గం మరమ్మత్తులు, కాలేజీ బిల్డింగ్ కూడా మరమ్మత్తులు చేయాలని వారు డిమాండ్ చేశారు. బిల్డింగ్లోని అన్ని గదులకు కరెంటు సదుపాయం, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గ్రౌండ్ లో నీళ్లు ఆగకుండా మట్టి పోపించి సదును చేపియాలని వారు డిమాండ్ చేశారు. అబ్బాయిలకు వాష్ రూమ్ సదుపాయం కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పాల్వంచ (రూరల్), ఆగష్టు 20, ప్రజా జ్యోతి:** పాల్వంచ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి దుర్గామహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దుర్గామహేష్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశానికి ఆధునికతను తీసుకువచ్చిన మహానాయకుడు. ఆయన ప్రోత్సాహంతోనే యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు లభించింది. సమాచార సాంకేతికత, టెలికాం విప్లవాలకు శ్రీకారం చుట్టిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ. ఆయన ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఓబీసీ అధ్యక్షులు షేక్ అమీర్, యూత్



కాంగ్రెస్ నాయకులు జగన్నాథం అజిత్, ముళ్లపాటి శ్రీకాంత్, చింతలచెరువు రమేష్, వినేష్, సందీప్, కార్తీక్, ప్రదీప్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం పలు శాఖల అధికారులతో అత్యవసర సమావేశం

- వరద తాకిడితో మునిగిన పంటలు పీలు వెరిఫికేషన్ జరపాలి.
- సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- దళారుల చేతులకు యూరియా వెళ్ళనివ్వద్దు.
- పంచాయతీలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి- ఎమ్మెల్యే కోరం.




**టేకులపల్లి, ఆగష్టు20, ప్రజాజ్యోతి:** మండలంలోని ముత్యాలంపాడుక్రాస్ రోడ్ రైతు వేదికలోమండలంలోని ఉన్నతాధికారులతో అత్యవసరబేటి బుధవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది కి మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న టువంటి వానలకు వాగులు, చెరువు, వర్రెలు పొంగిపొర్లుతున్న నందున చాలావరకు పత్తి చేనులు, మొక్కజొన్నలు అనేక రకాల పంటలు ఈ వరదలకు కొట్టకపోవడం వలన చాలా మంది రైతులు నష్టపోయినందుకు వ్యవసాయశాఖ అధికారులు,సిబ్బంది ఫీల్డ్ సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చేయాలని వారు తెలిపారు. వర్షాకాలం సీజన్ వ్యాధులకు సంబంధించినటువంటి చర్యలు, అవగాహన ప్రజలకు తెలిపే విధంగా వైద్యులు పనిచేయాలని వారు తెలిపారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు తెలిపారు.పేద వాడికి ప్రభుత్వ వైద్యశాలే సంజీవని అని వారు తెలిపారు. ప్రతి మారుమూల గ్రామంలోనూ, పాఠశాలల్లో, హాస్టల్లో ప్రతినిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఒక పక్క ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు.డి సి సి బి సొసైటీ ద్వారా రైతులకు యూరియా కట్టలను అందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ దళారుల చేతులలోకు యూరియా కట్టలు వెళ్ళనీయకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. యూరియా కట్టలు అధిక రేట్లకు కమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు, వ్యవసాయ శాఖకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు.గ్రామాల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది శ్రద్ధపెట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు.తాగునీటి సరఫరా,పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున నీళ్లు నిల్వ లేకుండా బ్లీచింగ్, దోమల స్ప్రేయింగ్, శానిటేషన్ గ్రామాల్లో చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. వాగులు,చెరువులు పొంగి పొర్లుతున్న సందర్భంగా ప్రజలు అటువైపు వెళ్లకుండా చూడాలని, ముఖ్యగా ప్రజలు వాగులు దాటే సమయంలో సాహసలు చేస్తూ ప్రమాదలకు గురికావొద్దని తెలిపారు.గ్రామాల్లో పారిశుద్యం, బ్లీచింగ్ వంటి పనులను తప్పక చేయించాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు.సొసైటి చైర్మెన్ లక్కినేని సురేందర్, టేకులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు భుక్యా దేవా నాయక్,మార్కెట్ కమిటి డైరెక్టర్ భుక్యా శివలాల్, బానోత్ రవి, పీఆర్ కాలే, మాళోత్ రాందాస్,సర్దార్,బుర్ర దర్మయ్య గౌడ్,ఎంపిడివో మల్లీశ్వరి, పిఆర్ అధికారి గణేష్,ఆర్అండ్ బిఅధికారి మోతిలాల్, మండల ఏవో అన్నపూర్ణ, ఏఈ శ్రీకాంత్, ఏటీఎం హేమా, విఏఎస్ సతీష్, టీజీఎన్ పి ఏఈ దేవా, హౌసింగ్ ఏఈ గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష, పి ఆర్ ఏ ఈ నవీన్,ఎఫ్ ఎస్ ఓ శ్రీను,ఎంఈఓ జగన్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ భారీ బహిరంగ మహాసభ



- ఆదివాసులు హక్కులకై
- గోడ పోస్టర్ ఆవిష్కరణ

**గుండాల. ఆగస్టు20. ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు కొమరం భీమ్ – అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో- కన్వీనర్ మెంతెన సంజీవరావు లు పాల్గొని మాట్లాడారు.ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు ,నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈనెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త, సామాజిక న్యాయవాది బేలబాటియా ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతి రావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ )రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్టర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ , కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు..,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి ,లాలు సారయ్య, వట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటిఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిషిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య ,రమేష్ మేక సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ కాలనీలో పారిశుధ్యం పడకేసింది..

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి



**భద్రాచలం, ఆగస్టు 20,ప్రజాజ్యోతి :** పట్టణంలోని రెవెన్యూ కాలనీలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీలో సమస్యల అధ్యయన యాత్ర నిర్వహించి కాలనీలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని ఐదవ వీధిలో మూడు నెలల క్రితం పంచాయతీ అధికారులు రోడ్డు మరమ్మతుల కోసం తోలిన గ్రావెల్ మట్టిని చదును చేయకుండా వదిలేయడంతో మురుగునీరంతా వీధుల్లోకి చేరడంతో దోమలు, పందులు స్వైరవిహారం చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ కాలనీ మురికివాడను తలపిస్తుందని దీనిపై పంచాయతీ అధికారులు ఏం సమాధానం చెబుతారని, రెండు రోజుల్లో రెవెన్యూ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్కుమార్, శాఖా కార్యదర్శి పుణ్యవతి, నాయకులు గణపతి, గుండ్ల రాణి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్రంశెట్టి పూర్ణిమ, నాయకులు సూరమ్మ, సావిత్రమ్మ, రాజ్యలక్ష్మి , మణెమ్మ,

# దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్



**ఇల్లందు, ఆగస్టు 20, ప్రజాజ్యోతి:** దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసే బ్యాటరీ ట్రై సైకిల్స్ ను 24 ఏరియాకు చెందిన ఇద్దరు దివ్యాంగులైన ఎజ్జు సాయి ప్రవీణ్, సాయిరి సాయి కిరణ్ లు బుధవారం అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా వెల్ఫేర్ అధికారిని స్వర్ణలత లెనిన్ పర్యవేక్షణలో ఎంపికలు జరగగా అధికారులు వరప్రసాద్, నరేష్, ప్రవీణ్ లు అర్హులైన వారికి ట్రై సైకిల్ ను అందించారు. బ్యాటరీ సైకిల్స్ పొందడానికి ఇల్లందు పట్టణ మండల సాజన్ వికలాంగ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాహిద్ అలియాస్ ఆటో సాజన్, నరసన్నలు, సంఘం కోశాధికారి శ్రీను లు ప్రత్యేక చొరవ చూపి అధికారులతో మాట్లాడి బ్యాటరీ ట్రై సైకిల్ పొందేందుకు కృషి చేసిన వీరికి లబ్ధిదారులు సాయి ప్రవీణ్, సాయి కిరణ్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వికలాంగ శాఖ అధికారులకు, దివ్యాంగుల సంఘం బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలోనే విలక్షణ నటుడు మెగాస్టార్ చిరంజీవి



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 20,ప్రజా జ్యోతి:** దేశంలోనే విలక్షణమైన నటుడు చిరంజీవి అని తెలుగు ప్రజలు గర్వించదగిన వ్యక్తి, ఈనెల 22వ తేదీన మెగా స్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా బుధవారం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చిరంజీవి ఆధ్వర్యంలో దేశంలో బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేసి లక్షలాది మందికి ప్రాణదానం చేస్తున్న మెగా ఫ్యాన్స్ అభినందనీయులని అన్నారు. ఫ్యాన్స్ ఎప్పుడు సమాజ సేవలో ముందుండాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫాన్స్ అధ్యక్షులు షేక్ ఖాసిం, జగదీష్,నాగరాజు, బ్ర హ్మం, దేవ,రసూల్, రాము,శాంసన్,చంటి, లాల్ సింగ్,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,ఐ ఎన్ టీ యూ సి జిల్లా అధ్యక్షులు ఎస్ఎ జలీల్, మండల కాం గ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్,షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు,అలెక్స్, వాసుమల్ల సుందర్రావు, కటుకూరి శేఖర్,వాసు మల్ల సోమయ్య,జి ప్రభాకర్, భోగినీ సందీప్, ఎర్రగుంట నరసింహారావు, పాతూరి రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# భద్రాద్రిలో భద్రగిరి ప్రదక్షిణ



**భద్రాచలం, ఆగస్టు 20,ప్రజాజ్యోతి :** శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసును పురస్కరించుకుని కొత్తగూడెం భక్తరామదాసు ట్రస్టు నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయ సహకారంతో బుధవారం భద్రాచలం ఆలయం వద్ద భద్రగిరి ప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు. భద్రమహర్షి తపస్సు ఫలితంగా వైకుంఠం నుంచి శ్రీమన్నారాయణుడే స్వయంగా భద్రమహర్షిపై కాలిడిన పుణ్యప్రదేశం భద్రాచలమని గుర్తుచేశారు. పునర్వసు నక్షత్రం నాడు శ్రీరామచంద్రుడిని పూజించిన సకల శుభాలు ప్రాప్తిస్తాయని, ఆలయంలో స్వామివారి పాద ప్రదక్షిణ చేయడానికి వీలుకాదు కనుక గిరిప్రదక్షణే సులభమార్గమని పునర్వసు రోజు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆలయ ఈవో రమాదేవికి ట్రస్టు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులతో పాటు ఆలయ ఇన్చార్జ్ లింగాల సాయిబాబా, రామభక్తులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.